# అనుమానం

1

రామంచెప్పిన కథ విన్నప్పటినుంచీ గోపికి తానో డిటెక్టివ్ అయిపోవాలని చెడ్డకోరికే కలిగింది. తన కంటితో నేర ప్రదేశ్తలొస్తాయి. మొన్న నాన్నగారిజేబులో పదిరూపాయల కాగితం పోయిందట. పాపం రామంఅన్నయ్యపై పడ్డది. ఎన్ని దెబ్బలేశాడు నాన్న! అన్నయ్య ఎలా ఓర్చుకొని వున్నాడో? తానయితేనా? హుఁ.. అప్పుడే దొంగ ఎవరో చప్పున కనిపెట్టి!

"హాచ్! హాచ్"

గోపి విసుక్కున్నాడు "పాపిష్టి అక్కయ్య ఒకత్తి! ప్రతిపనికీ ముందు తుమ్ముతుంది. ఛీ..." అని క్రొప్పు కేప్రుకొన్నాడు కోపంగా.

"హాచ్!...హాచ్!...ఓరిస్... అబ్బ... హాఁ! ఏం తుమ్ములమ్మ...ఏమండీ డిటెక్టివ్ గారూ! పిలుస్తున్నారు" అంటూ ముక్కునలుపుకొని వచ్చింది జానకి.

"ఏం లేదు అక్కయ్యగారూ! చోరీ జరిగిందటగా, నా కిప్పుడే తెలిసింది. అదే ఆలోచిస్తున్నా" అన్నాడు డిటెక్టివులా గంభీరంగా.

"అంతా తెలిసి దొంగగారు దెబ్బలు కూడా తిన్నారు" తలాడిస్తూ పరిహాసంగా చెప్పింది జానకి.

గోపిముఖంలో జాలి కనపడ్డది "ఎవరు దొంగ? పాపం...అన్నయ్యేనా? చాలా మంచివాడే...నాన్న......"

సగంలో జానకి, గోపినోరు మూసి "వూరుకో...లోపల నాన్న వున్నారు. విన్నాడా వీపు చితకబాదేస్తాడు. అమ్మో.. బాబో...జానకి లోపలికి ఒక్కదౌడు తీసింది. గోపి వులిక్కిపడ్డాడు.

ఇంతలో రానేవచ్చారు గోపీ నాన్నగారు. "మేజస్ట్రేట్!"

"ఏరా గోపి! ఏం చేస్తున్నావ్?" అన్నాడు నరసింహం.

"అన్నయ్యని ఎందుకు కొట్టారు నాన్నారూ?" అని అడిగేశాడు ఒక విధంగా ధైర్యంతోనూ భయంతోనూ.

నాన్నగారు నొసలు బిగించి "అరే! ఎందుకా? దొంగతనం చేశాడు. ఆ పని నువ్వుచేస్తే నీకూ అంతే..." అన్నాడు గట్టిగా.

గోపీ ఆశ్చర్యపడలేదు. పెద్ద తరహాగానే (డిటెక్టివ్ అనుకోండి) "అది కాదండి నాన్నారూ! విషయం తెలుసుకోకుండా తంతే?" అన్నాడు.

"నాన్నగారి కండ్లు ఎఱ్ఱపడ్డాయ్. "వెధవాయ్! పోయి చదువుకో, రామం చిన్నప్పుడు ఇలాగే వుండి ఇలా విడ్డాడిప్పుడు. మేజస్ట్రేటు కొడుకుల్ని దొరలనరిక..ఖచ్చితంగా దొంగలంటారు. హుఁ..."నాన్నగారు అవతలి కెళ్ళారు కోపంగా.

గోపి కండ్లనిండా నీరువచ్చింది. ఎంత మాటన్నాడు నాన్న. తప్పు చేసు ఇంతేనా? ఆ దొంగ ప్రకాశం తమ్ము వెక్కిరించరూ ఇక.

"ఏంరా గోపీ?" నవ్వుతూ వచ్చాడు రామం.

గోపికి ఆశ్చర్యంతోపాటు కోపం వచ్చింది; దొంగా అనిపించుకొని దెబ్బలు తిని పైపెచ్చు నవ్వుతున్నాడా? ఛీ. ఛీ.

"ఏరా అన్నయ్యా! డబ్బు తీశావా?" అని అడిగాడు గోపి.

"ఏమో?"

"ఏమో అంటే? నువ్వు తీయలేదా."

"వుహుఁ...అసలు నోటు ఎలాంటిదో నేను చూడనేలేదు."

"మరి దొంగఅని ఎందుకు తన్నారు?"

"అన్నవాళ్లు దొంగలు. నేను తీసివుంటేనా? ఆఫీసురూముకి ఎందరు వస్తారో? ఎందరు పోతారో? ధర్మానికి టేబిల్ పైన పెడితే ఎవరెత్తుకొన్నారో? నాకేం తెలుసు?

"మరి నువ్వే తీశావని దెబ్బలువేస్తుంటే ఎందు కూరుకున్నావప్పుడు?"

రామం నవ్వాడు"ఏమో నాకేం తెలుసు, నీ కెందు కిన్ని సందేహాలు? నేను దొంగిలించలేదని నాకు తెలుసు. అంతే..."

"నీ మొహం. దొంగ అనిపించుకొని దెబ్బలుతిని నవ్వుతూ పైగా నన్ను దబాయిస్తావేమిటి? నీ క్కావలసిందే" గోపీ చిన్నబుచ్చుకొన్నాడు.

"వినరా...తప్పు నిజం తెలిస్తే దొంగవి కావని తేలిపోతుందికద?"

"అందాకా? ఏది పోయినా నువ్వే తీశావని అనుకొంటారు."

"అనుకోనీ..." రామం ఆలోచిస్తున్నాడు గోపీ తెలివికి.

గోపీకి అన్నయ్యని చూస్తుంటే జాలి వేసింది. ఒకవిధంగా వాడి జవాబులు వింటుంటే అసహ్యం వేసింది. రామానికి గోపీ నసనసిక అవగాహన కాలేదు. వాడు మెల్లిగా జారుకొన్నాడు.

"తిండికి రావట్రా. దొరగారికి ఓసారా?" అంటూ వచ్చింది అమ్మ.

"వస్తాగానీ...అమ్మా...నోటు ఎలా పోయింది?"

"రామంగాడు తీశాడుట..."

"కాదు...తీస్తున్నప్పుడు ఎవరు చూశారు! నువ్వా?"

అమ్మకి కొద్దిగా కోపం వచ్చినట్లుంది "నీ కెందుకు? తిండి తిని వూరుకో. నాన్నగారి చెవిదాకా పోయిందంటే నీమాటలు వీపుకి శుభ్రంగా పూజాపునస్కారాలవుతాయి."

గోపీకి సందేహం తీరలేదు. గొప్పవారి బిడ్డలు దొంగతనం చేస్తారా? చేస్తే ఎంత అగౌరవం. ప్రకాశంముందు తాము ఎందుకూ పనికిరానివారవుతారు.

"కాదమ్మా. అన్నయ్య తియ్యలేదు నోటు."

"నిన్ను చొప్పదంటు ప్రశ్నలు వెయ్యమన్నారా? నీకూ గండు తగిలితేకానీ వూరుకోవు." లోనికి వెళ్లిపోయింది అమ్మ. ఆమెకు రామంగాడిని వాళ్లనాన్నగారు కొట్టినప్పటినుంచీ మనసేం బాగాలేదు.

"అన్నానికి రావురా" కిటికీమంచీ చూస్తూ అడిగాడు రామం. గోపీ లేచాడు. రామం పరుగెత్తాడు లోనికి. జేబులో డబ్బు గలగలలాడింది. గోపీ ఒక్క

(36-వ పేజీ చూడండి)

శ్రీమతి యస్. రాజేశ్వరీరాణి

# అనుమానం

(10-వ పేజీ తరువాయి)

అంగలో రామాన్ని కలుసుకొని "డబ్బెక్కడిది?" అన్నాడు.

"ప్రకాశందగ్గర తీసుకొన్నాను."

గోపీకి అనుమానం వేసింది. "ఎందుకు? నిజంగానా?"

"అవును. జాగ్రఫీ పుస్తకానికి డబ్బులు అడిగితే నాన్నగారు ఇవ్వనన్నారు. దొంగిలించుకొన్న డబ్బుతో కొనుక్కోమన్నారు. నే దొంగిలించలేదంటే నమ్మలేదు" రామం చెపుతో నవ్వాడు.

గోపీ మనసేం బాగాలేదు. కాబట్టి ఆపైన మాట్లాడలేదు.

## 2

శనివారమే కాబట్టి మధ్యాన్నం తీరిగ్గా కూచుని ఆలోచిస్తున్నాడు గోపీ. "నేడు గుడు ఆడుతున్నారు. వస్తావురోయ్!" అంటూ పరుగెత్తుకొనివచ్చాడు ప్రకాశం.

ఆలోచనలతో వున్న గోపీ "రాలేనురా" అన్నాడు.

"నాకంతా తెల్సులేరా?" తల ఎగురవేసి అన్నాడు ప్రకాశం.

"నీమొహం"

"కాదు. రామం నోటు దొంగిలించాడు కదూ?"

గోపి అదిరిపడ్డాడు. "ఎలా తెలిసింది నీకు?" అన్నాడు.

"నాకంతా తెల్సులేరా...రామం జేబులో డబ్బుంది. వాడు శేఖరంతో వెళ్ళిపోయాడు మాజట్టు విడిచి..."

"నువు వాడికి అప్పు ఇచ్చావా?" ఆత్రంగా అడిగాడు గోపి.

"నేనా?" అప్పు ఇవ్వడమా?" నవ్వాడు ప్రకాశం.

"నువు అప్పు ఇచ్చావని నాదగ్గర అన్నాడే?"

"లేదు. శేఖరంతో ఎటు వెళ్లాడో చూస్తాంపద."

ఇద్దరూ లేచి శేఖరంఇంటి కొచ్చారు. కిటికీద్వారా చూడమన్నాడు ప్రకాశం. గోపీ చూశాడు. జాగ్రఫీనోట్సు రాస్తున్న అన్నయ్యని బాగా చూశాడు. తలాడించుకొని "ఇక్కడ లేడురా ప్రకాశం..పద.." అన్నాడు.

"ఎందు వుంటాడూ? ... శేఖర్ తో మజాగా హోటల్ కెళ్లి..."

గోపీ తిరుగా ఇంటికొచ్చి కూర్చున్నాడు. కూర్చుంటే ఏంవుందని నాన్నగారి ఆఫీసుగది సలువులాలా వెతుకుతుంటే అమ్మ కేకేసింది. "మళ్లీ నువేం చేస్తున్నావురా అగదిలో?"

"నోటు వెతుకుతున్నాను."

"చాల్లే, పోయింది వస్తుంది!" అమ్మ తిరుగా కేకేసింది రమ్మని. జానకిని పంపించింది అమ్మ. జానకికి పడిశంలేని రోజుండదు. అది తుమ్ముకుంటూ వచ్చింది.

"శనిగ్రహం - ఎప్పుడూ తుమ్ములేమిటి?" అని గొణుక్కున్నాడు గోపి. జానకికి పాము చెవులు, అప్పుడే విని "నీకు రావూ తుమ్ములు? శనిగ్రహమట నేను...ఓ అమ్మా...వీడు ఆఫీసు కాగితాలంతా గెలుకుతున్నాడే?" అని ఓ గావుకేక పెట్టింది.

అమ్మ రానేవచ్చింది. గోపీ వుడికిపోతూ నిలబడ్డాడు.

"ఇదేం పిల్లలో...నా ప్రాణానికి..." అంటూ ఆఫీసుగది తాళంవేసి తాళం తీసుకొని వెళ్లింది అమ్మ.

గోపీ ముఖం చిట్లించుకొని మిద్దెపైకి వెళ్లాడు.

"గోపీ...రామం వున్నాడా: ఏం మాయదారి బిడ్డలమ్మా" వంటగదిలోనుంచే మళ్లీ ఓకేక వేసింది అమ్మ.

గోపీ పలకలేదు. అమ్మే అవతల కొచ్చింది.

"రామం ఏడీ? బియ్యండబ్బాలో రూపాయ వేశాను. అవుపడలేదు"

గోపీమనసు చివుక్కుమంది "ఎప్పటి నుంచీ అవుపడలేదు?"

"ఇందాక చూశాను. ఏమిటమ్మా ఈ చోరీలు? ఆ దొంగ వెధవెడీ?"

"వూరికే తిట్టకే! గంట క్రితం చూశావా?"

"మహా అభిమానంగల వెధవ్వి. పది నిముషాల క్రితం చూశాను"

"రామం వెలుపలికి వెళ్లిగంటఅయిందే?"

"అయితే ఏం? ఎప్పుడు వస్తాడో? నా కళ్లల్లో కారం చల్లుతాడు."

"వట్టిమాట. రామం లేనేలేడు గంటగా ఇంట్లో"

"ఛీ...వూరుకో..." అమ్మ ఒక్క అరుపు అరిచింది.

"ఏం పోయిందే?" అంటూ రానే వచ్చాడు రామం.

"వచ్చావ్? బియ్యండబ్బాలో రూపాయ చూశావా?"

"ఆఁ...గంట క్రింద చూశాను"

"వట్టి అబద్ధాలు...గంట క్రితమట..." చెయి ఎత్తింది అమ్మ.

రామం ముఖం ఎఱ్ఱపడ్డది "ఏది పోయినా నేనేనా?"

"అవును, నువే తీశావు. మీనాన్న రానీ..." అంటూ కొట్టింది అమ్మ చెయి పట్టుకొని.

"ఎందుకమ్మా విచారించకుండా కొడతావు. తీయలేదంటుంటే?"

"వూరుకో గోపీ, నీకూ కూడా రెండు పడుతుంది. చూచినవాడు తియ్యకుండా పోతాడా? మంచివాళ్ల కడుపులో ఇటువంటివాళ్లు..."

"తీశాను...వదులు అమ్మా..." రామం ఏడుస్తూ అన్నాడు.



"అలా దారికిరా...చూశావురా గోపీ" అమ్మ రామం చెయ్యి వదిలింది.

"నే తీయలే. ఎందుకలా అంటారు నాన్నా... నన్ను దొంగ అని నే తీసేటప్పుడు చూశారా?" రామం ఏడుస్తూ అడిగాడు.

అమ్మ కొద్దిగా తెల్లబోయి "వెధవా? వాలికలు రెండా నీకు?" అన్నది.

"దెబ్బలు తప్పుతుందని అన్నాను. నేనేం ప్రకాశంలాగ దొంగనా?"

"ప్రకాశానికి మించిన పగటిచుక్కవి. రానీ...మీ నాన్న..." అమ్మ తల విదిలించి వెళ్లిపోయింది.

గోపీ జాలిగా అన్న వేపు చూచేడు. "అన్నయ్యా! నువు తీశావా?"

"లేదురా...మన నిర్మల (కుక్క) తోడు."

"అయితే ఇందాక నీ జేబులో డబ్బెక్కడిది?"

"నాన్నగారిచ్చారు. అట్టే డబ్బు యిచ్చారు జాగ్రఫీ పుస్తకానికి - నిన్ను తెలుపుచ్చాలని ప్రకాశందగ్గర అప్పతీశానని అన్నాను."

"బియ్యం డబ్బాలో రూపాయి?"

"జానకి బియ్యం డబ్బామూత తీస్తుంటే గంట క్రితం ఏమో చూశానురా...అంతే.."

"తెల్లవారి టేబిల్ పై నోటుకూడా చూశావా?"

"చూశాను..."

గోపీ ఆలోచిస్తుంటే రామానికి అంత దుఃఖంలో నవ్వొచ్చింది.

"రేపు నువుగానీ, జానకిగానీ తీస్తేకూడా నా పైనే పడుతుంది. అంతే...నాకిప్పుడు తెలుస్తోందిరా గోపీ...నీకున్నంత గోవం నాకు లేకపోబట్టి..." రామం ఏడుస్తో అన్నాడు.

"కాదురా రామం...ఏడవ్వాకు...పద...లోనికి పోదాం."

## 3

రాత్రి భోజనానికి కూర్చుంటూ నాన్నగారు అడిగారు "ఆచూకీ ఏమేనా తెలిసిందా?"

"ఆఁ. వడ్డీకి బియ్యంలో పడేసిన రూపాయీ పోయింది" నాన్నగారు కండ్లు పెద్దవి చేశారు "ఏమిటీ?"

అమ్మ మాట్లాడలేదు.

"రామంగాణ్ణి అడిగావా?"

"అడిగాను అందర్నీ...నే తియ్యలేదంటే నే చూడలేదన్నారు" నాన్నగారు అన్నం కలుపుకొంటూ చేతికి గట్టిగా తగిలితే చూచి రూపాయ ఎత్తి "ఇదిగో..."అన్నాడు నవ్వుతూ.

అమ్మ ఆశ్చర్యపోయింది "ఏమిటీ? అయ్యో! రామాన్ని అన్నామే?"

జానకి అది చూచి సంతోషంతో ఉబ్బిపోయింది. ఆ విషయం తమ్ముళ్లిద్దరికీ చెపుదామని పరుగెత్తుకొని వస్తుంటే ఎదురుగా బొమ్మని తీసుకొని గోపీ సగర్వంగా పరుగెత్తుకొనివచ్చి ఇద్దరూ ఢీకొన్నారు. అయితే ఆ రెండు ప్రాణాలు భలే సంతోషంగా వున్నాయి కాబట్టి ఎవరికి వారు సర్దుకొన్నారు. "గోపీ, రూపాయి దొరికిందిరా" అంది జానకి.

"నోటుకూడా దొరికిందే" అన్నాడు గోపీ.

"ఎక్కడ?" అంది జానకి భలే సంతోషంతో.

రామం లలితని ఓదారుస్తూ ఎత్తుకొని వచ్చాడు. గోపీ నేరుగా వెళ్లి నాన్నగారి దగ్గర నిలిచాడు. నాన్నగారి కంచందగ్గర పెట్టిన రూపాయి చూచి రామం నవ్వుకొన్నాడు.

"నాన్నారూ, మీ నోటు లలిత బొమ్మ ఓణీ వేసుకొంది"

"నా పావ...నావోణీ.." రామం చేతుల్లోనుంచీ జారి నాన్నగారి దగ్గరికి వచ్చింది లలిత, నాలుగేళ్లది

నాన్నగారు ఆశ్చర్యంతో చూశారు.

"మిద్దెపై బొమ్మలాట లాడుతున్నాది లలిత. ఎందుకో బొమ్మవైపు చూస్తే వోణీ చూడమని ఇచ్చింది లలిత"అన్నాడు గోపి.

"అయ్యో! రామం మంచివాడు" అన్నారు ఏకకంఠంతో అమ్మ, నాన్న. రామం తలాడించాడు. ★

# ధనంచేసిన దేవత

(24-వ పేజీ తరువాయి)

అతని గొంతుకలో నిరాశ స్పష్టంగా అనిపిస్తూంది.

'నవ్వేమీ లేదు...ఆ టెలిగ్రాం నిజమైనదే అని సంతోషిస్తున్నాను—మీరు ఆతురాలా ఏభై వేలూ గెల్చారు!'

శర్మ తెల్లబోయాడు.

పార్వతి చెప్తూంది...'ఔను—మీరు గెల్చారు. ఆ ఎంట్రీలు నేను తగులపెట్టలేదు. శారదకిచ్చి వాళ్ళబ్బాయి చేత డబ్బూ, అవీ పంపాను ఆ రోజునే. రశీదులు కావాలా?'

శర్మ ఆనందానికి మేరలేదు. ఆమె రెండు చేతులూ గట్టిగా పట్టుకుని దగ్గరకి తీసుకుంటూ, 'నువ్విలా ఎందుకు చేశావు?' అన్నాడు, అనుమానం తీరక మంచివార్తలని నమ్మడమే కష్టం!

'మీరు ఆ డబ్బు రెండోసారి కూడా పోతే విచారిస్తారని అలాగ చేశాను అవసరమైతే శ్యామల దగ్గర తీసుకుని మీకు వందా ఇద్దామనుకున్నాను.'

'అయితే నేను కాల్చిన కవరు?'

'అందులో ఏమీ లేదు!'

శర్మ ఆమె కళ్లల్లో ధనలక్ష్మిని చూస్తూన్నట్లు చూస్తూ, గాద్గదికంగా 'ఇంత స్వార్థత్యాగం చేసిన నీకు ఎలాగ క్షమాపణ చెప్పడం?......' అన్నాడు. ఆతను చాలా సిగ్గుపడుతున్నాడు.

నవ్వుతూ, వస్తూన్న సంతోషాన్ని అణచుకుంటూ ఊరుకోండి...రేపు మీ వంట్లో బాగుంటే మావాళ్లని రమ్మని రాయండి - పాపం, సంతోషిస్తారు' అందిపార్వతి.

'నువ్వు నాదేవతవి!' అన్నాడు శర్మ ఆమెని హృదయానికి దగ్గరగా తీసుకుంటూ. ★

కొత్తదంపతుల కపూర్వసాధనము!

## వాత్స్యాయన కామసూత్రములు

ఈ గ్రంథము శాస్త్రరీత్యా కామ సంబంధ విషయములను బోధించుచున్నది. సుఖజీవితమును ప్రారంభించు నవదంపతులు నేర్వవలసిన పలువిషయము లిందు వివరింపబడినవి. 18 సం॥ల వయస్సుకలిగి వివాహితులై క్రింది ప్రమాణ పత్రమున సంతకముచేసి పంపువారికే ఇది విక్రయింపబడును. 300 పుటలుగలిగి గ్లేజు కాగితముమీద పలు చిత్రములతో అందముగ ముద్రింపబడియున్నది వెల రు 6-0-0 వి. పి. లో పంపగోరువారు 25% డబ్బు ముందుగ పంపవలెను

## శంకర్ అండ్ కంపెని

నెం 7 సుంకురామ చెట్టి వీధి, మద్రాసు 1.

ప్రమాణ పత్రము

పేరు ..............................

వయస్సు ..............................

వివాహితులా అవివాహితులా ..............

చిరునామా ..............................

పైన వ్రాసిన విషయములు యదార్థములు. ఈ గ్రంథమును ఇతరులకు విక్రయించుట, బదులిచ్చుట చేయనని ప్రమాణము చేయుచున్నాను.

సంతకం ..............................